- ఇక తొమ్మిది గంటల్లోగా గుండెమార్పిడి
- బీజేపీతో స్టాలిన్ పొత్తు?
- చంద్రుడి ఉపరితలంపై శిలాద్రవం
- రెడ్ మీట్‌తో మధుమేహ ముప్పు
- కుమారస్వామి విచారణకు అనుమతివ్వండి!

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 22.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 58 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


తదియ

గురువారం, సూర్యోదయం: 6-00, సూర్యాస్తమయం: 6-37. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ పగలు 1-47 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 10-06 వరకు. వర్జ్యం: ఉదయం 9-11 నుంచి ఉదయం 10-37 వరకు. రాహుకాలం: పగలు 1-53 నుంచి పగలు 3-27 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-13 నుంచి ఉదయం 11-03 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-14 నుంచి సాయంత్రం 4-05 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-47 నుంచి రాత్రి 7-13 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-42 గంటలకు.

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## ఉత్తమ్ సార్ చెప్పిండని లోన్ కట్టిన.. అయితే!

ఈ రైతు పేరు కొల్లూరి శ్రీను. మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం గ్రామం. రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాన్ని చెల్లిస్తే మాఫీ అవుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ చెప్పడంతో పైనున్న రూ. 48 వేలను బ్యాంకులో చెల్లించాడు. ఆ తర్వాత మేనేజర్‌ను అడిగితే ప్రభుత్వం నుంచి డబ్బులు రాలేదని చెప్పడంతో విస్తుపోయాడు. వ్యవసాయ శాఖ అధికారిని అడిగితే ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాలేదని చెప్పడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.



## మీద పైసలు కట్టుమంటే ఎట్ల కట్టేది.. బాంచెన్!

ఈమె పేరు కల్వాల ఎల్లమ్మ. ములుగు జిల్లా జాకారం గ్రామం. బండారుపల్లి రోడ్డులో బుధవారం జరిగిన దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎల్లమ్మ హాజరైంది. అక్కడ కలెక్టర్‌ను కలిసి తనకు రుణమాఫీ కాలేదని, తన కొడుకు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయింది. ముసలోడు చనిపోయా డని, ఇప్పుడు మీద పైసలు కట్టుమంటే ఎట్ల కట్టేది బాంచన్ అని కన్నీరు పెట్టుకున్నది.



## సీఎం ఇలాకా.. కాంగ్రెస్ నేత పరిస్థితి ఇదీ

ఈ రైతు పేరు ఆశయ్యగౌడ్. సీఎం రేవంత్ నియోజకవర్గమైన కొడంగల్‌లోని అప్పాయిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు. రేషన్ కార్డు ప్రకారం ఆయన పేరుపై రూ. లక్ష, తల్లి పేరుపై రూ. 90 వేలు రుణం ఉంది. రేషన్‌కార్డు ప్రకారం చూసినా ఆశయ్యది, ఆయన తల్లిది కలిపి రుణం మాఫీ కావాలి. కానీ కాలేదు. ప్రభుత్వం ముందు 2లక్షల అప్పు మాఫీ చేస్తే పైనున్న అప్పును రైతులు చెల్లించుకుంటారని, మిగతా అప్పును ముందు చెల్లించమంటే ఎలా అని ప్రశ్నిస్తున్నాడు. ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షలు మాఫీ చేయాలని వేడుకుంటున్నాడు.




## కాంగ్రెస్‌కు మా ఉసురు తగుల్తది

అర్హులైన రైతులకు రుణమాఫీని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించిన రైతులు డుబ్బుల చంద్రశేఖర్, అలిగే గణేశ్, తురాటి భోజన్న, చెట్ల వినీల్‌పై పోలీసులు కేసు పెట్టారు. 30 పోలీస్ యాక్ట్‌ను ఉల్లంఘించారంటూ అభియోగాలు నమోదు చేశారు. స్టేషన్ బెయిల్‌లో భాగంగా బుధవారం వీరు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాఫీ చేయాలన్న రైతులపై ప్రభుత్వం కేసులు పెడుతున్నదని, కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతుందని పేర్కొన్నారు.

# రేవంత్ చీటింగ్.. బీఆర్ఎస్ ఫైటింగ్

• ఇట్లా తీసుకొని.. అట్లా పారేసి...



నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో రుణమాఫీ కాని రైతుల నుంచి తొలి, మలి విడతలో స్వీరించిన దరఖాస్తులను కార్యాలయంలో ఇలా విసిరిపారేశారు. దీంతో తమ దరఖాస్తును వెతుక్కుంటున్న రైతులు. (ఇన్‌సెట్‌లో) దరఖాస్తులు స్వీకరిస్తున్న నోడల్ అధికారి

## రుణమాఫీ కోసం నేడు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

### చేవెళ్లలో కేటీఆర్, ఆలేరులో హరీశ్

### పాల్గొనవద్దంటూ రైతులకు పోలీసుల నోటీసులు

మాటలతో మాయచేసి అన్నదాతల ఆగ్రహాన్ని చల్లార్చడానికి మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. బ్యాంకర్ల తప్పిదం, సాంకేతిక కారణాల వల్లే రుణమాఫీ జరగలేదంటూ మంత్రులు నెపాన్ని బ్యాంకుల మీదికి తోసివేసే ప్రయత్నం చేయడంతో రైతన్నలు బుధవారం బ్యాంకుల మీదకు దండెత్తారు. మాకెందుకు మాఫీ కాలేదంటూ రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకర్లను నిలదీశారు. దీంతో అనేక చోట్ల బ్యాంకులకు తాళాలు వేయడం లేదా పోలీసు భద్రతలో నడిపించడం కనిపించింది. మాఫీ మోసంపై నేడు బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ధర్నాలకు పిలుపునిచ్చింది. దీంతో ప్రభుత్వం పోలీసుల ద్వారా కార్యక్రమాన్ని అడ్డుకునే పనిలో పడింది. బీఆర్ఎస్ ధర్నాలకు ప్రభుత్వ అనుమతి లేదని వాటికి వెళ్లొద్దంటూ, వెళ్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ తదితర అనేక జిల్లాల పోలీసులు రైతులకు నోటీసులు జారీ చేశారు




తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## మాఫీ సగమే.. ఇది మంత్రి మాటే



### 22 లక్షల మందికే రుణమాఫీ

- మా వద్ద 41.78 లక్షల మంది రైతుల డాటా
- బ్యాంకులు, సాంకేతిక కారణాల వల్లే ఇబ్బందులు
- అందరికీ అయ్యే దాకా మాఫీ కొనసాగుతుంది
- ముందుగా 2 లక్షలలోపు వారికి మాఫీ చేస్తాం › 10
- మిగతావారికి దశలవారీగా పూర్తి: మంత్రి తుమ్మల

## పాపాత్ముడు రేవంత్‌ను క్షమించు! తెలంగాణ ప్రజలపై దయ ఉంచు!!



### నేడు యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామిని వేడుకోనున్న హరీశ్

హైదరాబాద్, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి, తెలంగాణ ప్రజలను రక్షించాలని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదగిరిగుట్ట ఆలయాన్ని దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేస్తామని చెప్పారు. 'స్వామీ.. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు.. తెలంగాణ ప్రజలపై దయ ఉంచు..' అని యాదగిరిగుట్ట నరసింహస్వామిని వేడుకుంటామమని పేర్కొన్నారు. 'ఆగస్టు 15లోగా రైతులందరికీ › 10వ పేజీలో

• బ్యాంకుల్లో గందరగోళం



జనగామ జిల్లా చిలుపూరు మండల కేంద్రంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకులో రుణమాఫీ ఎందుకు కాలేదో చెప్పాలంటూ ఆందోళన చేస్తున్న రైతులు

## మాఫీ చేయని సీఎం మాఫీ మాంగో

- మాఫీ ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలి
- రుణమాఫీ పేరుతో అన్నదాతలకు టోపీ
- రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టం
- 2 లక్షలు మాఫీ చేసేదాకా వెంటాడుతం
- రైతులపై కేసులను ఉపసంహరించాలి
- లేనిపక్షంలో జైల్ భరోకు పిలుపునిస్తాం
- రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ వార్నింగ్

హైదరాబాద్, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): 'రుణమాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం టోపీ పెట్టింది. సర్కారు చీటింగ్‌పై మా ఫైటింగ్ ఆగదు. రైతులను మోసం చేసిన సర్కారుపై చీటింగ్ కేసు పెట్టాలి. రేవంత్.. రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ › 10వ పేజీలో



## వచ్చే నెల నుంచి జనగణన?

- 18 నెలల పాటు కొనసాగే అవకాశం
- కేంద్ర ప్రభుత్వ వర్గాల వెల్లడి
- 2021లో జరగాల్సి ఉన్న ప్రక్రియ
- కొవిడ్ కారణంగా వాయిదా › 7

## మూడేండ్ల చిన్నారిపై లైంగిక దాడి

సిద్దిపేట జిల్లాలో ఘటన › 13

### నిజామాబాద్‌లో డ్రైనేజీలో కొట్టుకుపోయిన పాప › 13






# హైడ్రా అధికారాలు ఏమిటి?

- ఆ సంస్థకు ఉన్న చట్టబద్ధత ఏమిటి?
- ఏ అధికారంతో ఈ కూల్చివేతలు?
- చర్యలన్నీ చట్టప్రకారం ఉండాల్సిందే
- ప్రభుత్వ శాఖల్లో సమన్వయం ఏది?
- ఇప్పటిదాకా ఎన్ని కట్టడాలు కూల్చారు?
- అందుకు నిబంధనలన్నీ పాటించారా?
- వీటిపై పూర్తి వివరాలు సమర్పించండి
- ప్రభుత్వానికి జస్టిస్ లక్ష్మణ్ ఆదేశం

### శివారు ప్రజలకు హైడ్రా దడ





హైడ్రాకు ఉన్న పరిధులు ఏమిటి? అధికారాలు ఏమిటి? రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకొని, స్థానిక కార్యాలయ అనుమతితో నిర్మాణాలు చేపడితే.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చేస్తారు? అక్రమ కట్టడాలైనా చట్ట ప్రకారం చేయాలి కదా? నిర్మాణం జరిగిన 15-20 ఏండ్లకు హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణం అని కూల్చివేయటమేమిటి? పదేండ్లుగా ఇంటి పన్ను కట్టించుకొని.. ఇప్పుడు కూల్చివేస్తే ఆ వసూళ్లకు అర్థమేమిటి? ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం కాదా?

- ప్రభుత్వం, హైడ్రాకు హైకోర్టు ప్రశ్నలవర్షం

› 11

### కాంగ్రెస్ నేతల రాజభవనాలు కూల్చే దమ్ముందా?

- నా పేరుమీద ఫాంహౌస్ లేదు
- మిత్రుడిది లీజుకు తీసుకున్నా...
- చట్టవిరుద్ధమైతే దాన్నీ కూల్చండి
- నేనూ మీతో వచ్చి సహకరిస్తా › 11
- అయితే అదేరోజు కాంగ్రెస్ ప్రముఖులవి కూడా కూల్చేయాలి
- ఎఫ్‌టీఎల్ పరిధిలోని గుత్తా, పొంగులేటి, కేవీపీ, వివేక్, యాష్కీ ఫాంహౌస్‌లు కూల్చాలి: కేటీఆర్

# సౌత్ ఆర్ఆర్ఆర్‌లో మార్పులు



- అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి
- దక్షిణంవైపు భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశాలు
- ఫ్యూచర్ సిటీకి అనుగుణంగా రేడియల్ రోడ్లు ఉండాలని సూచన

హైదరాబాద్, ఆగస్టు 21(నమస్తే తెలంగాణ) : రీజనల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ట్రిపుల్ ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్‌లో పరిశీలించిన ఆయన, భవిష్యత్తు అవసరాల ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టంచేశారు. భూములు ఇచ్చే రైతులకు న్యాయం చేస్తూ సేకరణ ఉండాలని చెప్పారు. మార్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆదేశించారు. ట్రిపుల్ ఆర్ ప్రగతిపై సచివాలయంలో సీఎం బుధవారం సమీక్ష నిర్వహించారు. దక్షిణ భాగం పరిధిలోని సంగారెడ్డి-ఆమన్‌గల్ -షాద్‌నగర్ -చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి భూసేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే చాలావరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ › 13వ పేజీలో



## పేలిన రియాక్టర్ 16 మంది మృతి

- 50 మందికిపైగా గాయాలు
- అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం › 11
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- ఘటన పట్ల ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

## కర్ణాటకలో కుర్చీలాట

కర్ణాటకలో కుర్చీలాట మొదలైంది. సీఎం సిద్ధరామయ్య మెడకు ముడా స్కామ్ చుట్టుకుంటున్నది. ఇదే అదనుగా ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకోవడానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పావులు కదపడం మొదలుపెట్టారు. 20 మంది ఎమ్మెల్యేల మద్దతున్న ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సతీశ్ జార్కిహోళిని డీకే కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై జార్కిహోళి చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి.

# సీఎం సిద్ధూను మారిస్తే.. రేవంత్‌నూ మారుస్తారా?

### కర్ణాటక కాంగ్రెస్ మంత్రి జార్కిహోళి సూటి ప్రశ్న



- కర్ణాటకలో సిద్ధరామయ్య సర్కారుకు ఇబ్బంది కలిగితే ఆ ప్రభావం తెలంగాణలో రేవంత్ సర్కారుపై పడొచ్చు
- 'ముడా' కేసులో సిద్ధరామయ్యకు అండగా ఉందాం
- ఎట్టిపరిస్థితుల్లోనూ కన్నడ ముఖ్యమంత్రిని మార్చొద్దు
- మారిస్తే, తప్పుచేసినట్టు మనకు మనం ఒప్పుకొన్నట్టే
- కాంగ్రెస్ అధిష్ఠానానికి మంత్రి సతీశ్ జార్కిహోళి విజ్ఞప్తి
- తెలంగాణలో రేవంత్‌కూ నోటీసులు రావొచ్చని జోస్యం
- అలా ఇస్తే.. రేవంత్‌ను మారుస్తారా? అని సూటి ప్రశ్న

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

బెంగళూరు, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): 'ముడా' భూ కుంభకోణం, వాల్మీకి కార్పొరేషన్ కేసులు కర్ణాటకలోని సిద్ధరామయ్య సర్కారును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కేసుల తీవ్రత దృష్ట్యా సీఎం మార్పు త్వరలోనే జరుగనున్నట్టు పెద్దఎత్తున చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలో పీడబ్ల్యూడీ మంత్రి సతీశ్ జార్కిహోళి కాంగ్రెస్ అధిష్ఠానానికి కీలక విజ్ఞప్తి చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య సర్కారుకు ఏదైనా ఇబ్బంది కలిగితే.. ఆ ప్రభావం తెలంగాణలోని రేవంత్ సర్కారుపై పడొచ్చని జోస్యం చెప్పారు. సీఎం సిద్ధరామయ్యను మార్చవద్దన్న మంత్రి.. పనిలో పనిగా తెలంగాణ › 7వ పేజీలో

### బీజేపీ పరువునష్టం దావా.. రేవంత్‌పై క్రిమినల్ కేసు › 13